# తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి సహకారం



**దెందులూరు ఫిబ్రవరి 3 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి సహకారం అందించడంతోపాటు పేదల ఆరోగ్యానికి కాపాడేందుకు ముందుకు వచ్చిన సినీ నటుడు సూద్ నేటి సినీ నటులకు ఆదర్శమని టిడిపి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సాధికార సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు కొండ అన్నారు.ప్రముఖ సినీ నటుడు, 'సూద్ చారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 4 అంబులెన్స్ లను అందించారు. ఆంధ్రప్రదేశ్లోని అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి అంబులెన్స్ ల ను అందించి అందజేశారు. తనను కలవడానికి వచ్చిన సోనూసూద్ ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని...ఈ ఆశయంలో 'సూద్ చారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.




నవభూమి
జిల్లా అనుబంధం
04 ఫిబ్రవరి,2025 మంగళవారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in


## ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన బిజెపి నాయకులు


- నామినేట్ పదవుల్లో బిజెపికి స్థానం కల్పించండి
- దెందులూరు భాజపా కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ దెందులూరు



**దెందులూరు ఫిబ్రవరి 3నవభూమి** టిడిపి జనసేన భాజపా కూటమి బలోపేతానికి పూర్తిస్థాయిలో సమన్వయంతో ముందుకు వెళుతున్నామని కూటమి ప్రభుత్వం కల్పించే నామినేట్ పదవుల్లో భారతీయ జనతా పార్టీకి స్థానం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి. మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ను భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ కోరారు. సోమవారం ఏలూరులోని ఎన్ హోటల్ లో ఉన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ను దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చీకటి ప్రభువు . నూతన మండల అధ్యక్షురాలుగా ఎంపిక కానున్న చీకటి లక్ష్మీ ప్రసన్నలతో పాటు ఏలూరు రూరల్ మండల భాజపా మండల అధ్యక్షులు సుబ్రమణ్యం శంకరపు తో కలిసి భాజపా నాయకులకు నామినేటి పదవుల్లో అవకాశం కల్పించేలా చూడాలని కోరారు

## గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా మార్చాలి

- 60 కోట్ల నిధులను గుత్తి కోట పునరుద్ధరణ కోసం కేటాయించండి
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం జనవరి 03 నవభూమి** జాతీయ సాంస్కృతిక నిధి ఎన్ సి ఎఫ్ ద్వారా దేశవ్యాప్తంగా అనేక చారిత్రక కట్టడాలు పునరుద్ధరించబడుతున్నాయి. మంత్రి దృష్టికితీసుకురావలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, గత అయిదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ నుండి ఒక్క ప్రాజెక్టుకూడా ఎన్ సి ఎఫ్ కింద ఆమోదించబడలేదు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో కీలక చారిత్రక ప్రదేశాలు నిర్లక్ష్యంగా మారిపోయాయి. ఈ సందర్భంగా , అనంతపురం లోక్‌సభ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన చారిత్రక కట్టడమైనగుత్తి కోటగురించి ప్రస్తావించదలచుకున్నాను. గుత్తి కోటఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద కోటగా గుర్తించబడింది. ఇది చాళుక్యులు, విజయనగర సామ్రాజ్యం, మొఘల్ పాలకులు, మరాఠాలు , బ్రిటిష్ వారి పరిపాలనకు సాక్షిగా నిలిచింది. కోట చారిత్రక ప్రాముఖ్యత మాత్రమే కాదు, పర్యాటక దృష్ట్యా కూడా ఇది ఎంతో విలువైనది. ఎన్ హెచ్ 44 , ఎన్ హెచ్ 67:రహదారులు గుత్తి రైల్వే జంక్షన్‌కు సమీపంలో ఉండటం వలన దీని పర్యాటక భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉండొచ్చు. అయితే, గుత్తి కోట పునరుద్ధరణ కోసం ?60 కోట్ల ప్రణాళికతో సమర్పించిన ప్రస్తావన ఇంకా ఆమోదించబడ లేదు స్పీకర్ ఈ కోటను పునరుద్ధరించడం ద్వారా మన వైభవమైన వారసత్వాన్ని కాపాడటమే కాకుండా, స్థానిక వారసత్వ పర్యాటకాన్ని అభివృద్ధి చేసి గుత్తి , పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.కాబట్టి, కేంద్ర మంత్రి ని నేను విజ్ఞప్తి చేస్తున్నాను .ఈ ప్రాజెక్టును అత్యవసరంగా తీసుకుని, గుత్తి కోట పునరుద్ధరణను త్వరితగతిన ఆమోదించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాను. ఈ నేపథ్యంలో, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర సాంస్కృతిక శాఖను గుత్తి కోట పునరుద్ధరణను అత్యవసరంగా ఆమోదించి, పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార క్రమబద్ధీకరణ పథకం పరిశీలన



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం తథ్యం

# అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభించనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

## నేడు ఘనంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 68వ వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు.ఫిబ్రవరి 3 నవభూమి** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రారంభోత్సవానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ వచ్చి ప్రారంభిస్తారని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆలయం చుట్టూ భారీ విద్యుత్ లైట్ అలంకరణలు చిత్ర విచిత్ర ఆకర్షణగా ఉండే బొమ్మలతోపాటు భక్తి పారవశ్యం కలిగేలా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటితోపాటు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వంగ సుందరంగా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# అర్జీల పరిష్కారానికి మానవతా దృక్పధంతో వ్యవహారించాలి

## అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలు అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్,అధికారులు

**నెల్లూరు,ఫిబ్రవరి3,నవభూమి:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మానవతా దృక్పధంతో వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్,డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పిడి గంగా భవాని,ఎపియంఐపి పిడి శ్రీనివాసులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు.పదే పదే రీఓపెన్ అవుతున్న వాటిని ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందని, సరైన పరిష్కారం చూపకుండా ముసివేసిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 294 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి128,మున్సిపల్ శాఖకు సంబంధించి18,పోలీసు శాఖలకు సంబంధించి11,సర్వేకు 41,పంచాయతీ రాజ్‌శాఖకు25,మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు.



## ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్

# విజేతలకు నగదు అందజేత

- మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి. క్లస్టర్ ఇంచార్జ్ కొండయ్య చౌదరి
- మొదటి బహుమతి 50,000 రెండో బహుమతి 20,000 అందించిన మాగంటి





**దెందులూరు ఫిబ్రవరి 3 నవభూమి** క్రీడా పోటీలు యువతలో ఉత్సాహాన్ని పట్టుదలను రెట్టింపు చేస్తాయని క్రీడాకారులు గెలుపోవటములు సమానంగా స్వీకరించి ముందుకు దూసుకుపోవాలని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి అన్నారు.దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని గోపన్నపాలెం గ్రామంలో జరిగినటువంటి గోపన్న పాలెం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్లో విజేతగా నిలిచినటువంటి హేమ లెవెన్స్ గో పన్న పాలెం టీం కి మొదటి స్థానం సాధించినందుకు గాను ఫస్ట్ ప్రైజ్ మనీగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు రూ 50 వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ అందించారు.. మరియు రన్నర్ గా నిలిచినటువంటి పీకే వారియర్స్ ఏలూరు టీం వారికి దెందులూరు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ అయినటువంటి గారపాటి కొండయ్య చౌదరి రూ 20000 రూపాయలు క్యాష్ ప్రైజ్ గా అందించారు ఈ కార్యక్రమంలో సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్. మరియు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు, దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, ఏనుగు కేబుల్ శ్రీను, పూజారి శ్రీనివాస్, జనసేన నాయకులు. మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. ఏనుగు అచ్చారావు మరియు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార క్రమబద్ధీకరణ

# పథకం పరిశీలన

- ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ గెద్దం శేఖర్ బాబు





**దెందులూరు ఫిబ్రవరి 3 నవభూమి** ఆహారం అంటే ఆరోగ్యమని అలాంటి ఆహార పరిశ్రమల వారు మంచి రుచి శుభ్రత నాణ్యతతో నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గెడ్డం శేఖర్ బాబు అన్నారు. ఏలూరు జిల్లాలో పలుచోట్ల ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమ బద్దీకరణ పథకం ద్వారా స్థాపించిన పనితీరును పరిశ్రమల విధానాలను గెడ్డం శేఖర్ బాబు పరిశీలించారు. ఏలూరులోని శ్రీకృష్ణ ఇడ్లీ పిండి దోష పిండి యూనిట్ ను వారు పరిశీలించారు. అనంతరం తడికలపూడి గ్రామంలోని చాక్లెట్ తయారీ యూనిట్ ను వారు పరిశీలించారు. భీమడోల్లోని ఎస్ఎంఆర్ క్యాష్యూ తయారీ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా గెడ్డం శేఖర్ బాబు మాట్లాడుతూ నాణ్యత సుశీశుభ్రత క్వాలిటీ విషయంలో ఎక్కడ రాజీ పడవద్దు అని వారికి సూచించారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా 35% సబ్సిడీతో రుణం పొంది 10% పెట్టుబడి తోనే పరిశ్రమల స్థాపించవచ్చని అన్నారు. ఆయనతోపాటు గోదావరి జిల్లాల జోనల్ మేనేజర్ మారుతి. బేబీ ఫుడ్ అండ్ టెక్నాలజీ మేనేజర్ సాయి శ్రీనివాస్. జిల్లా రిసోర్సన్ పర్సన్ హిమావని తదితరులు ఉన్నారు



## నగరాన్ని అభివృద్ధి చేద్దాం....

### తేదేపా ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ...



**దెందులూరు, ఫిబ్రవరి 3: నవభూమి** ఏలూరు నగరపాలక సంస్థను అభివృద్ధి చేసి రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిచేలా అందరితో కలిసిమెలిసి పనిచేద్దామని తెదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ జాలా బాలాజీ పేర్కొన్నారు.సోమవారం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పప్పు ఉమామహేశ్వరరావు,వందనాల దుర్గాభవానిలను బొకే పూలమాల, శాలువాలతో సత్కరించారు. డిప్యూటీ మేయర్ లు గా ఎన్నికైన సందర్భంగా నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ,జాలా బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బాలాజీ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నేతృత్వంలో నగర అభివృద్ధికి ఐక్యంగా కలిసి పనిచేద్దామని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేద్దామని కోరారు.రాష్ట్రంలోనే ఏలూరు నగర పాలక సంస్థను ఆదర్శంగా తీర్చి దిద్దటంలో అగ్రభాగాన ఉండాలని కోరారు.

## దెందులూరులో గ్రామ సౌభాగ్యం కోసం శాంతి కళ్యాణం

**దెందులూరు ఫిబ్రవరి 3 నవభూమి** గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని దెందులూరు గ్రామస్తులు పలువురు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెందులూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో శాంతి కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కళ్యాణాన్ని దేవినేని మురళీకృష్ణ , వెంకటలక్ష్మి దంపతులిచే ఈ కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు సంప్రదాయబద్ధంగా వేద పండితులు బ్యాండ్ సన్నాయిలతో స్వామివార్లకు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ప్రజలందరూ సుఖ సతోషాలతో ఉండాలని స్వామివారికి కల్యాణం నిర్వహించారు





# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

◆ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

**దెందులూరు,ఫిబ్రవరి,3: (నవ భూమి).** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం మార్చి 8వ తేదీ 2025 న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలు, చిట్ ఫండ్స్ వివాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, మున్సిపల్ ఆస్తి మరియు నీటి పన్నుల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి శనివారం అన్ని కోర్టులలో ప్రీ లోక్ అదాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నారని, మరియు పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వ నిర్వహిస్తున్నారని ఏలూరు కోర్టు పరిధిలోని కేసులనే కాకుండా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇతర కోర్టుల పరిధిలోని కేసులను కూడ ఆన్లైన్ విధానం ద్వారా ఈ మధ్యవర్తిత్వం ద్వారా హాజరై తమ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కేసులలో సమస్యలు ఎదురైన 08812-224555 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. గత డిశంబరు 14వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అధాలతో వివిధ కేసులకు సంబంధించి 5,616 కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు విముక్తి పొందారని,




ఆదే విధంగా 2025 మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అధాలత్ కు 3,746 కేసులను పరిష్కారానికి మధ్యవర్తిత్వం ద్వారా గుర్తించారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో గల 11 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలతో కూడా కేసులను పరిష్కరించుకోవడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే విధంగా ఇంకా కక్షిదారులు ఎవరైనా ఉంటే వారు కూడా మార్చి 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అధాలత్ లో పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి

# అభ్యర్థి విజయం తథ్యం

◆ దెందులూరు నుంచి భారీ మెజారిటీ అందించటమే లక్ష్యం

◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు ఫిబ్రవరి 3నవభూమి** దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక నిమిత్తం నియోజకవర్గంలోని మండల పార్టీల అధ్యక్షులు, కూటమి నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికలు బూత్ కన్వీనర్లు సహా పలువురు నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ – ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ లికూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల కన్వీనర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం దిశా నిర్దేశం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎన్నికల పర్యవేక్షకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాదు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూలి "నియోజకవర్గంలో నమోదైన దాదాపు 8000 గ్రాడ్యుయేట్ల ఓట్లలో ఏడు వేల పైగా ఓట్లు పోలింగ్ జరిగేలాగా ఓటర్లకు అవగాహన కల్పించడంతోపాటు, కూటమి అభ్యర్థి అయిన పేరాభత్తుల రాజశేఖరం గారికి తొలి ప్రాధాన్యత ఓటు వేసే లాగా దెందులూరు నియోజకవర్గంలో బూత్ స్థాయి లెవెల్ లో సైతం విస్తృత ప్రచారం చేపట్టనున్నామని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎన్నిక తధ్యం అని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు..నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ "అతి స్వల్ప కాలంలోనే సమిష్టిగా కృషిచేసి దాదాపు 8 వేల పైగా పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించిన ఘనత దెందులూరు నియోజకవర్గం లోని కూటమి నాయకులకు,





కార్యకర్తలకు దక్కుతుందని, ఇది ఎంతో అభినందనీయమని అన్నారు. అదే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అంతా మరోసారి సమిష్టిగా కృషి చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి దోహదపడేలా కృషి చేయాలని కోరారు.

## కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాలుర బాలికల బాస్కెట్బాల్ జట్ల ఎంపికలు





**దెందులూరు ఫిబ్రవరి 3 నవభూమి** దెందులూరు మండలం కోవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాల బాలికల బాస్కెట్బాల్ జట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించారుం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగినాయి. ఈ పోటీలకు సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఎంపికైన క్రీడాకారులు . ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ నెలలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ యూత్ అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్ పోటీలకు పాల్గొంటారు.ఈ ఎంపికలకు జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ గవ్వ శ్రీనివాసరావు గారు ట్రెజరర్ శ్రీ %ఖ%. మురళీకృష్ణ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ %ూాచీఎ+% శర్మగారు .%ూవీజ% కో ఆప్షన్ సభ్యులు శ్రీ కసుకుర్తి రామకృష్ణ గారు మరియు పీడీ లు %జీ%.సురేష్ కుమార్.%వీ%.కృష్ణారావు పర్యవేక్షణలో ఎంపికలు జరిగినాయి (ఎంపికైన బాలబాలికల వివరములు)

## మోద కొండమ్మ ఆలయానికి 50 వేల రూపాయలు , 50 బస్తాల సిమెంట్ విరాళం

### నీళ్ళ ట్యాంక్ , కుళాయి పైపుల కొరకు 50 వేల రూపాయలు , 50 బస్తాల సిమెంట్ విరాళంగా అందజేసిన భక్తులు

**మాడుగుల ఫిబ్రవరి 3 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి నీళ్ళ ట్యాంక్ , కుళాయి పైపులు , 50 బస్తాల సిమెంట్ ను విరాళంగా భక్తులు అందజేశారు.మండలం లోని సత్యవరం గ్రామానికి చెందిన పుట్టా మోహన్ రావు కళావతి దంపతుల కుమారుడు సాయి ప్రసాద్ సహకారం తో అమ్మవారి ఆలయానికి నీళ్ళ ట్యాంక్,కుళాయి పైపులకు సుమారు 50 వేల రూపాయలను విరాళంగా , అమ్మవారి ఆలయం నిర్మాణం కొరకు 50 బస్తాల సిమెంట్ ను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు కి అందజేశారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , మాజీ పీ ఏ సి ఎస్ అధ్యక్షులు పడాల అప్పల నాయుడు , కొన అప్పలరాజు , కాంట్రాక్టర్ పడాల వెంకట రాజు, జొన్నపిల్లి నాగరాజు , అప్పాన నాయుడు , కలిమి శివ , కలిమి గోపాల్ , పోతిన జగదీష్ , రాయపురెడ్డి కొండలరావు పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్‌గా "తహసీన్"

- అధికారికంగా ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారి కె కార్తీక్
- నెల్లూరు నగర అభివృద్ధి కోసం పనిచేస్తాను:: డిప్యూటీ మేయర్ తహసీన్
- వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 డివిజన్లలో మేమే గెలుస్తాం::ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- డిప్యూటీ మేయర్ తహసీన్‌కు మంత్రులు నారాయణ,ఆనం అభినందన









**నెల్లూరు,ఫిబ్రవరి 3,నవభూమి::** నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్ ఎంపికయ్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధ్యక్షత వహించి కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ కరీముల్లాను కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్,వేలూరు ఉమా మహేష్ ప్రతిపాదించారు.ఇండిపెండెంట్ అభ్యర్థిగా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్‌ను కార్పొరేటర్లు కరణం మంజుల,కర్తం ప్రతాప్‌రెడ్డి ప్రతిపాదించారు.ఇద్దరు అభ్యర్థులకు మద్దతుదారులు చేతులు ఎత్తి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు.కరీముల్లాకు 12ఓట్లు రాగా తహసీన్ కు 41ఓట్లు వచ్చాయి.దీంతో డిప్యూటీ మేయర్ గా తహసీన్ ఎన్నికైనట్లు ప్రిసైడిరగ్ అధికారి కె. కార్తీక్ ప్రకటించారు.ఎన్నిక ప్రక్రియలో రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన మంత్రి నారాయణ,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఆమె చెప్పారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో నెల్లూరులోని 54 డివిజన్లలో మా అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్,మంత్రి లోకేష్ బాబుకు గిఫ్ట్‌గా అందిస్తామని చెప్పారు.డిప్యూటీ మేయర్‌గా తహసీన్‌ను ఎన్నుకునేందుకు సహకరించిన మంత్రి నారాయణ,కూటమి నేతలు, కార్పొరేటర్లు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్‌ను మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి,కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి అభినందించారు.డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన అనంతరం మంత్రి నారాయణ నివాసంలో మంత్రులు నారాయణ,ఆనం రామనారాయణరెడ్డిని తహసీన్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రులు తహసీన్‌ను ప్రత్యేకంగా అభినందించి నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిప్యూటీ మేయర్ తహసీన్ ను అభినందించారు.




# సిపిఎం రాష్ట్ర మహాసభలకు తరలిన ఆత్మకూరు కామ్రేడ్లు

- కార్మిక,కర్షక,ఉద్యోగులు

**ఆత్మకూరు ఫిబ్రవరి 3 నవభూమి** నెల్లూరు జిల్లా లో ప్రతిష్టాత్మకంగా 27 వ సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. అందులో బాగంగా మూడవ రోజు జరుగుతున్నా ప్రదర్శన బహిరంగ సభకు ఆత్మకూరు బృందం బయలుదేరింది. కార్యక్రమం లో ఆత్మకూరు సిపిఎం టౌన్ కమిటి సభ్యులు ఆత్మకూరు నాగయ్య ,మాజీ సిపిఎం టౌన్ కార్యదర్శి మొలబంటి నాగేంద్ర , కెవిపిఎస్ మండల అద్యక్షులు పేమల వెంకటయ్య రికో మాజి చైర్మన్ ఉసురుపాటి బాలకొండయ్య, సిపిఎం మాజీ టౌన్ సభ్యులు సలారుద్దీన్ , బాబు సిపియం ఆత్మకూరు (టౌన్ )బస్టాండు శాఖ సభ్యులు ఆత్మకూరు అశోక్,టి.బాబ్జి సిపిఎం పార్టీ సానుభూతి పరులు బాల క్రిష్ణ , కార్యకర్త లు తదితరులు తరలి వెళ్లారు.



## నేడు అంజనేయ స్వామి తీర్ధ మహోత్సవం



**మాడుగుల ఫిబ్రవరి 3 నవభూమి** :మండలంలోని రధసప్తమి పర్వదినం సందర్భంగా నేడు ముకుందపురం గ్రామంలో వెంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి తీర్ధ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ కర్రి వరహాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం నుండి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించబడును. అలాగే ముగ్గులు పోటీలు బైక్ స్లో పోటీలు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అదే రోజు రాత్రి పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామ ప్రజలు మరియు పెద్దలు సహాయ సహకారాల తో నిర్వహించే ఈ తీర్ధ మహోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ వరాహలరాజు తెలిపారు.

## మతృత్వాన్ని చాటుకున్న శునకం

**అమలాపురం .ఫిబ్రవరి 3. నవభూమి.** పిల్లి పెంపుడు జంతువులైన ఇవి రెండు విరోధ జంతువులు అయినప్పటికీ ఆకలితో ఉన్న పిల్లి పిల్లకి ఓ చునకం పాలు ఇచ్చి ఆకలి తీర్చింది అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో సోమవారం ఓ చునకం పిల్లి పిల్లకు పాలు ఇచ్చి ఎంతో ప్రేమతో అక్కున చేర్చుకుని మాతృత్వం చాటుకుంది అక్కడున్న స్థానికులు ఈ సన్నివేశాన్ని చూసి ఆశ్చర్యపోతూ సునకం గొప్పతనాన్ని ప్రశంసించారు.



### ఆరు నూరైనా లైనింగ్

# పనులను అడ్డుకుంటాం

- వైసిపినేత రాప్తాడు మాజీఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వంపై ఫైర్
- అనంత ఉమ్మడి జిల్లాకు నీరు ఇచ్చి కుప్పంకు తీసుకుపో
- కాంట్రాక్టుల కమిషన్ల కోసం లైనింగ్ పనులు చేస్తారా
- హంద్రీనీవాను అనంతపురం జిల్లాకే పరిమితం చేయండి



**అనంతపురం ఫిబ్రవరి 03 నవభూమి** చంద్రబాబు నాయుడు తన స్వార్ధ ప్రయోజనాల కోసం తన నియోజకవర్గమైన కుప్పంకు నీరు తీసుకెళ్లడానికి హంద్రీనీవా రెండవ దశ కాలువ లైనింగ్ పనులు చేస్తున్నారని దీంతో అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. లైనింగ్ పనులు చేయడం వల్ల రైతులు శాశ్వతంగా కూలీలుగా మారే పరిస్థితి ఉంది. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని ఇచ్చి అనంతపురం జిల్లా నుండి కుప్పంకు నీరు తీసుకోవాలి. లేనిపక్షంలో ఆరు నూరైనా నూరు ఆరైనా రెండవ దశ లైనింగ్ పనులను అడ్డుకుంటామని వైసీపీ నేత రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతపురం నగరంలోని రెండవ రోడ్ లోని వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ రెండవ దశ లైనింగ్ పనులు చేస్తే అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం శాశ్వతంగా కూలీలుగా మారే పరిస్థితి ఉందన్నారు. హంద్రీనీవా లైనింగ్ పనుల వల్ల 17 కిలోమీటర్ల పాటు భూగర్భ జలాలు అడుగించిపోతాయని వ్యవసాయం కనుమరుగు అయ్యే పరిస్థితి ఉందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ రెండవ దశ లైనింగ్ పనులు పూర్తి చేసి పుంగనూరు కాలువ లైనింగ్ చేసి కుప్పానికి నీరు తీసుకెళ్లేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనివల్ల అనంతపురం జిల్లా, హిందూపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల రైతులకు మోసం జరిగే పరిస్థితి ఉందన్నారు. రాప్తాడు నియోజవర్గంలోని 100 గ్రామాల రైతులు లైనింగ్ పనుల వల్ల వలస వెళ్లే పరిస్థితి ఉందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 300 చెరువులు ఉండగా 200 చెరువులకు నీరు పోతోందని 200 చెరువులకు 12 టీఎంసీల నుంచి 14 టీఎంసీలు నీరు వెళ్తే మిగతా 20 టీఎంసీలనీటిని కోల్పోతున్నామని దీనివల్ల భూగర్భ జలాలు అడుగింటి పోతాయని దీంతో రైతులు వలస వెళ్లి పరిస్థితి దాపురించిందన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువను పూర్తి చేశారని తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని రైతులను రాజులుగా మార్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. హంద్రీనీవా అనంతపురం జిల్లాకే పరిమితం చేయాలని అన్నారు. హంద్రీనీవా సామర్థ్యం 40 టీఎంసీలు ఉంటే దాని ఆవశ్యకత 100 టీఎంసీల వరకు ఉందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి 3850 క్యూసెక్కుల నీటిని తీసుకుని వస్తే 63 టీఎంసీలు నీరు వస్తుందన్నారు. కాంట్రాక్టుల కమిషన్ కోసం లైనింగ్ పనులు జరగాలని కొంతమంది ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారన్నారు. గతంలో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నేడు అదే బాటలో వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. అనంతపురం జిల్లాను చంద్రబాబు నాయుడు ఎడారిగా మార్చడానికి కంకణం కట్టుకున్నారన్నారు. హంద్రీనీవా కాలువ రెండవ దశ పనులు ఆపక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. త్వరలో హంద్రీనీవా సంరక్షణ సమితి ఏర్పాటు చేస్తామని ఆయకట్టు రైతులతో సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# లంచాల మత్తులో నిద్రిస్తున్న పెదనందిపాడు పోలీస్ స్టేషన్

- పైసలు ఇస్తే కేసులు తార్ మార్

**గుంటూరు , జనవరి 3 (నవభూమి)** పెదనందిపాడు మండల పోలీస్ స్టేషన్ పూర్తిగా కొన్ని సంవత్సరముల నుంచి అవినీతి కంపు కొడుతుంది. బాధితులకు న్యాయం చేయకపోవడమే కాకుండా వారిని డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా జలగల పీడించి తిరిగి బాధితులపైనే అక్రమ కేసులు బనాయించడం గమనార్హం. పెదనందిపాడు మండలంలోని ఒక గ్రామంలో రెండు చిల్లర దుకాణాల మధ్య జరిగిన సంఘటనలలో పోలీసులు ఒక వర్గం వారికి సపోర్టుగా ఉంటూ ఇంకొక వర్గం వారిపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా వారిని దురుద్దేశంతో డబ్బులు కోసం ఇబ్బంది పెడుతున్నారు. ఆ గ్రామం లో ఒక నిరుపేద మహిళ కృష్ణ కుమారి అనే ఒంటరి మహిళ ఒక చిల్లర కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. వారి చిల్లర కొట్టుకు ఎదురుగా ఇంకొక ముస్లిం మతానికి చెందిన మహిళ కూడా చిల్లర దుకాణం నడుపుతున్నారు. ముస్లిం మహిళ మద్యం, గుట్కా, పాన్ పరాగ్ మరియు ఇతర నిషేధిత వస్తువులు అమ్మడం తో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటంతో కాకుండా అక్కడే మద్యం తాగడానికి ఆమె అనుమతి ఇస్తుండటం తో అక్కడే కొంత మంది మద్యం తాగుతుండటం తో అక్కడ నివసిస్తున్న మహిళలకు కొన్ని ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అక్కడ నివసిస్తున్న కృష్ణకుమారి అనే మహిళ ఇక్కడ మేము ఒంటరిగా ఆడవాళ్ళము ఉంటున్నాము మీరు ఇంత పబ్లిక్ గా ఇలా ప్రవరిస్తుండటం తో మేము ఇబ్బందులకు గురి అవుతున్నాము అని మద్యం అమ్ముతున్న ముస్లిం మహిళను ప్రశ్నించగా ఆ ముస్లిం మహిళ మరియు వారి కుటుంబ సభ్యులు మొత్తం 6 గురు కలిసి కృష్ణకుమారి అనే మహిళ చిల్లర కొట్టు, వారి ఇంటి పై, వారిపై దాడి చేసి గాయపరిస్తే ఆమే పెదనందిపాడు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు పోలీస్ చేయడం జరిగింది. నెంబర్ 120/2023 గా నమోదు చేయడం జరిగింది. అప్పటి ఎస్ఐ కూడా ముస్లిం కావడం దాడి చేసిన వ్యక్తులు ముస్లిం కావడం వలన సదరు ఎస్ఐ సారు దాడి చేసిన వారికి సపోర్ట్ గా ఉండి, ఆ సమయం లో ఎస్ఐ కి అన్ని దగ్గర ఉండి చూసుకునే సదరు కానిస్టేబుల్ ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి దాడి చేసిన వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. తరువాత ఏడు నెలలు దాటి న తరువాత మరల ఇలాంటి సంఘటన జరిగితే కృష్ణకుమారి అనే మహిళ మరల రెండవ సారి కంప్లైంట్ ఇస్తే ఆ కంప్లైంట్ ను చాలా రోజులు తరువాత అనగా %ఖీ×=% నెంబర్ 100/2024 గా రిజిస్టర్ చేయడం జరిగింది. ఐన సరే వారు దాడులకు ప్రయత్నం చేయడమే కాకుండా ఇబ్బందులకు గురి చేస్తుండటం తో స్థానిక పోలీస్ వారికి కంప్లైంట్ ఇస్తుండటం తో ప్రసుత పోలీస్ వారు కంప్లైంట్ ను తీసుకోకుండా దాడి చేసిన వారికి పూర్తిగా సహకరిస్తున్నారని బాధిత మహిళ వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న మండల పోలీస్ అధికారి మరియు ఒక కానిస్టేబుల్ కు దాడి చేసిన వారి నుండి ముడుపులు అందుతున్నాయని ఆ క్రమం లో ఈ రెండు కేసుల నుండి దాడి చేసిన వారిని తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఎఫ్ఐఆర్ లో పేర్లు నమోదు అయిన కొంతమందిపై బైండోవర్ కేసు కూడా నమోదు చేయకపోవడం గమనార్హం. విచారణ నిమిత్తం స్టేషన్ నుంచి ఆ గ్రామానికి వెళుతున్న నేపథ్యంలో సదరు కానిస్టేబుల్ దాడి చేసిన వారికి ముందుగానే ఇన్ఫర్మేషన్ ఇవ్వటం, కేసు విచారణ లో భాగంగా ముందుగానే అక్కడ కొంతమందిని వారికి సపోర్ట్ గా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. సదరు బాధిత మహిళ కృష్ణకుమారి అనే బాధిత మహిళ దాడి చేసిన వారి నుండి ఇప్పటివరకు ఇంకా ఇబ్బందులు పడుకుండటంతో ప్రతిరోజు గొడవ జరుగుతూ ఉండటంతో పోలీసు వారికి కంప్లైంట్ ఇచ్చిన సదరు స్థానిక పోలీసు వారు అసలు పట్టించుకోకపోవడంతో గుంటూరు జిల్లా ఎస్పీ, గుంటూరు రేంజ్ డీఐజీ గారికి ఈరోజు లిఖితపూర్వక కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. ప్రసుత మండల పోలీస్ అధికారి మరియు స్టేషన్ కానిస్టేబుల్ లంచాలు తీసుకోని ఈ కేసులను నీరుకార్చదని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆమెకు గాని ఆమె చిల్లర కొట్టు కు గాని, ఆమె ఇంటికి గాని ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరిగిన ఈ కేసులలో ఉన్న వ్యక్తులదే బాధ్యత అని ఈ రెండు సంవత్సరముల కాల వ్యవధిలో ఇద్దరు ఎస్ఐలు, ఇద్దరు సిఐలు, ఇద్దరు డిఎస్పీలు మారినా కూడా ఈ కేసులు పూర్తికాలేదు. ఈ కేసుల గురించి ఈ కేసులలో ఉన్న వ్యక్తులు పైన, ఈ కేసులను నీరుగార్చుడానికి ప్రయత్నం చేస్తున్న దాడి చేసిన వ్యక్తులకు సహకరిస్తున్న పోలీసులు పైన పూర్తి విచారణ జరిపి తగు న్యాయం చేయగలరని ఈరోజు గుంటూరు జిల్లా ఎస్పీకి, గుంటూరు రేంజ్ ఐజికి కంప్లైంట్ ఇవ్వడం జరిగినదని ఆమె పేర్కొన్నారు.



## ఘనంగా జంబులా పరమేశ్వరి దేవి ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ట

**ప్రత్యేక పూజలు చేసిన,పీఠాధిపతి,ఎమ్మెల్యే బీవీ**

**ఆలయ కమిటీ ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**







**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 03 నవభూమి :**ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలం ముగతి గ్రామంలో ఆలయ ధర్మకర్త ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ జంబులా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠాన,ధ్వజస్తంభం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండి స్వామివారి వేడుకలు ప్రారంభమయ్యా కుంకుమార్చన,ఆకు పూజ,నైవేద్యం వంటి కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ధ్వజస్తంభం,అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం వచ్చిన భక్తాదులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు.పూజ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్ ,తెలుగుదేశం నాయకులు గురురాజ్ దేశాయి, రైస్ మిల్ నారాయణరెడ్డి, వెంకటరామిరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ లు కాసింవలి,ధర్మాపురం గోపాల్, ముగతి గ్రామస్తులు భార్గవ్ యాదవ్, కొండారెడ్డి, కాపు వీరారెడ్డి, వీరేష్ గౌడ్, తులసిరామ్,సంజువ్ రాయల్ గౌడు, నాగరాజు గౌడు,శేఖర్ గౌడ్,వినోద్,గిర్ని ఆంజనయ్య , వెంకటేష్ గౌడ్,బోయ దస్తగిరి, కదుబూరి, చిన్న రంగన్న, శ్రీనివాసులు, నాగరాజు గౌడ్,గ్రామస్తులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాద్ లక్ష డప్పులు - వేల గొంతులు

# కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

◆ **వాల్ పోస్టర్‌లను విడుదల చేసిన కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు**

**కౌతాళం, ఫిబ్రవరి03 నవభూమి :** ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాద్ లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కౌతాళం మండల అధ్యక్షులు గుడికంబాల ఆనంద్, మండల ఉపాధ్యక్షులు కురువల్లి విజయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కౌతాళం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు ఎస్సీ కులాల ఏబిసిడి వర్గీకరణ అమలుకై అణగారిన వర్గాల ఆశజ్యోతి పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ లక్ష డప్పులు - వేల గొంతులు కార్యక్రమం ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే సాంస్కృతిక భారీ ర్యాలీ కార్యక్రమంలో మన కౌతాళం మండలంలో ప్రతి గ్రామం నుండి మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు ఇంటికొకరు చొప్పున డప్పుతో బయలుదేరాలన్నారు. ఏబిసిడి వర్గీకరణ అంతిమ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరిగేరి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,కౌతాళం టౌన్ అధ్యక్షులు ఆనంద్,ఉలిగప్ప,ఎరిగేరి శాంతరాజు, కౌతాళం లింగన్న,రాము, మనిరాజు, కుంటనహాలు ఉసెని, ప్రసాద్, గుడికంబలి విజయ్, దేవిడ్, కాత్రికి ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.



### 7తేదీ వరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు

# ఏఎన్ఎంలకు శిక్షణ

**అనంతపురం జనవరి 03 నవభూమి** జాతీయ ఆరోగ్య మిషన్, స్వస్తి మరియు గ్లోబల్ కన్సార్టియం ఆన్ క్లైమేట్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనంతపురం జిల్లాలో క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రామ్ సంయుక్తంగా విపరీతమైన వేడి యొక్క ఆరోగ్య ప్రభావాలను పరిష్కరించడానికి ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగినది. జిల్లాలో గల వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేయుచున్న కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లకు, ఏ ఎన్ ఎమ్స్ ఫిబ్రవరి 3-4, 2025 ఫిబ్రవరి 6-7-2025 తేదీలలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ టీ ఓ టీ వర్క్‌షాప్ నిర్వహించబడుతోంది. సుమారు 80 మధ్య స్థాయి ఆరోగ్య ప్రదాతలు ఎం ఎల్ పి హెచ్, సహాయక నర్స్ మిడ్‌వైవ్‌లు ఏ ఎన్ ఎం లు జిల్లా నుంచి పాల్గొంటారు. ఈ శిక్షణ పొందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులు, గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలు ఆశా అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు అదనపు ఏ ఎన్ ఎం లతో సహా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు శిక్షణను అందజేస్తారు, తీవ్రమైన వేడి-సంబంధిత ఆరోగ్య ప్రమాదాల నుండి సమాజ రక్షణ చర్యలు నేర్పిస్తారు. డాఎ. ఇ.బి.దేవి, జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖాధికారిణి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరంమాట్లాడుతూ వాతావరణ మార్పులు గమనించి, వాతావరణ సంక్షోభంలో వేడికి సంబంధించిన హీట్‌వేవ్‌లు, హీట్ ఇండెక్స్, గ్రీన్‌హౌస్ గ్యాస్ ఎఫెక్ట్, అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ మరియు బిల్ట్ ఎన్విరాన్‌మెంట్ పాత్ర గురించి తెలియజేసారు.అలాగే డా. నారాయణ స్వామి, జిల్లా కార్యక్రమ అధికారి మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితితుల అనుగుణంగా రక్షణ అవసరము అని తెలియజేసారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నిమిషా హెర్రెరా నిమ్మగడ్డ, లీడ్, వాతావరణం, ఆరోగ్యం (స్వస్తి), వేదిక టి, టెక్నికల్ స్పెషలిస్ట్ (స్వస్తి), తన్మయి, ప్రోగ్రామ్ అసోసియేట్ (స్వస్తి), పవిత్ర, ఎవిడెన్స్ స్పెషలిస్ట్ (స్వస్తి), డేనియల్ డి పైవా ఎం సీనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (%+జజఎజు%), డాక్టర్ కేటీ, ఎమర్జెన్సీ మెడిసిన్ ఫిజిషియన్ , ప్రోగ్రామ్ మేనేజర్ , హన్నా వైన్‌స్టెయిన్, ఫెలో, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, జి.ఆంజనేయులు, ఫ్లోరోసిస్, బి. ప్రేమ్, శ్రీరాములు, మౌనిక, శశి, కిషోర్ ఎన్ సి డి పాల్గొన్నారు.





## బంగారంతో చేసిన ఉరుకుంద ఈరన్న స్వామివారి ప్రతిమను అందజేసిన రెడ్డి సోదరులు

◆ **స్వామివారి ఆలయఅభివృద్ధికి కృషి చేస్తాం:ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి**

**కౌతాళం, ఫిబ్రవరి03 నవభూమి :** ప్రసిద్ధి చెందిన మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి బంగారంతో చేసిన ఈరన్న స్వామి వారి ప్రతిమను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సతీమణి విజయమ్మ, మాజీ ఎమ్మెల్యే వై .సాయి ప్రసాద్ రెడ్డిలు సోమవారం అందజేశారు. ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు చెప్పారు.



# ఉరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు





**కౌతాళం, ఫిబ్రవరి03 నవభూమి :** ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి వారి ఆలయంలో శుక్రవారం జరిగిన మహా కుంభాభిషేకం సందర్భంగా కూటమి నాయకులు, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి , పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప ,మంత్రాలయం ఇన్ చార్జి రాఘవేంద్ర రెడ్డి , ఎమ్మెల్సీ బీటి నాయుడు , మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ నాయుడు , సతీష్ నాయుడు , తెలుగుదేశం జిల్లా కార్యదర్శి కోట్రెష్ గౌడ్, నీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు , రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారికి, రాజగోపురాలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# బాధితురాలిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం జనవరి 03 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ సోమవారం ఉదయం మరూరు టోల్ ప్లాజా దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు .అనంతపురం లోని కిమ్స్ సవేరా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వయంగా కిమ్స్ సవేరా హాస్పిటల్ కి వెళ్లి నాగేంద్రమ్మ ని పరామర్శించారు. ఆమె ఆరోగ్యం పరిస్థితిపై ఆరా తీశారు చికిత్స అందిస్తున్న వైద్యులు తో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని. ధైర్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు..

### ఎలాంటి ఆలస్యం కాకుండా పిజిఆర్ఎస్ ఆర్జీలకు

# నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అనంతపురం, ఫిబ్రవరి 03 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 418 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం 10 తేదీ మాప్ -అప్ 17 తేదీ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. విడుదల చేశారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, అనంతపురము వారిఆధ్వర్యంలో నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే వివిధ ప్రమాదకరమైన అరోగ్య సమస్యలను ఎదుర్కొంటారన్నారు. రక్తహీనత ,పోషకాల లోపం, ఆకలి మందగించడం, నిరసం మరియు శరీరక,మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని, జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము రోజులలో డి వార్మింగ్ చేయబడిన పిల్లలకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఈనెల 10 తేదీ నుండి 17 తేదీ వరకు మాప్ -అప్ రోజుల్లో అల్బేండజోల్ 400 మి.గ్రా. మాత్రలు అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఉచితంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, అనంతపురము వారిచే పంపిణీ చేపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్ల నాయక్, ఎల్డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్,డీఈవో ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు,పి జిఆర్ ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, తదితరులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



### అంగరంగ వైభవంగా ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్న స్వామి

# మహా కుంభాభిషేకం మహోత్సవం

- హెలికాప్టర్ ద్వారా పూల వర్షం
- పెద్ద సంఖ్యలో హాజరైన రాజకీయ ప్రముఖులు



**కౌతాళం, ఫిబ్రవరి03 నవభూమి** :కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి దేవాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు గోపురాలు కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమాలు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి మేడేపల్లి విజయరాజు అధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ, విగ్రహ ప్రతిష్ట చేశారు.హెలికాప్టర్ ద్వారా రాజగోపురాలపై పూలవర్షం ఉరుకుంద ఈరన్న స్వామివారి రాజగోపురాలపై హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించారు. భక్తులందరూ ఎంతో ఆసక్తిగా తిలకించారు. రాజగోపురాలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో హాల్వి పీఠాధిపతి మాంతేశ్వర స్వామి ,వైఎస్ఆర్సిపి నాయకులు ప్రదీప్ రెడ్డి , మండల అధ్యక్షుడు దేశాయి ప్రహ్లాద చారి , సర్పంచ్ పాలిదినకర్ , వైసిపి బుజ్జి స్వామి , వివిధ పార్టీ నాయకులు , కార్యకర్తలు , భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









## మోరంపల్లి పుష్పవతికి ఘన నివాళి

### నివాళులర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి





**అనంతపురం జనవరి 03 నవభూమి** పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పెద్దమ్మ మోరం పల్లి పుష్పవతి చిత్రపటానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు కిషోర్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి వియ్యంకులు మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్య రాణి దంపతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతపురం నగరంలోని గౌరవ గార్డెన్ లో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పెద్దమ్మ కుమారుడు మోరం పల్లి స్వరూప్ నివాసంలో సోమవారం పుష్పవతి దినకర్మ నిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ఉద్యోగులు, మొరం పల్లి లక్ష్మీరెడ్డి, ఆయన బంధువులు రామమోహన్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార సంఘాల వివాదాన్ని పరిష్కరించండి; కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం . ఫిబ్రవరి 3. నవభూమి.** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజి దిగువ ఎగువ భాగాల లో గరెండు కిలో మీటర్ల మేర రొయ్య పిల్ల ల విత్తనం (సీడ్) సేకరణ లీజుకు సంబందించి బొబ్బర్లంక ధవళేశ్వరం మత్స్యకార సంఘాలు మద్య నెల కున్న వివాదం రెండు జిల్లాల మత్స్య శాఖ జలవనరుల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు . అమలాపురం లో కలెక్టర్ ఆఫీసులో సోమవారం రెండు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి పూర్వ పరాలను వివాదాలు నెల కొనడానికి గల కారణాల ను విచారణ చేసారు. గత అయిదు సంవత్సరాలు రెండుసంఘాలు రొయ్యపిల్లల సేకరణ ద్వారా పొందుతున్న ఆదాయం ఎంతమంది జీవనోపాది పొందుతున్నది గణాంకాలు రూపొందించి తదణుగుణంగా చట్టబద్దంగా పరిష్కారం సూచించాలన్నారు. సరిహద్దు వివాదానికి చర్యలు చేపడుతు ఇరువర్గాల కు ఆమోద యోగ్యంగా రొయ్య పిల్ల ల సేకరణకై సమగ్ర పరిష్కారానికి రూపకల్పన చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో గోదావరి హెడ్ వర్క్ కార్య నిర్వాహణ ఇంజనీర్ మరియు నదీ సంరక్షణ అధికారి ఆర్ కాశి విశ్వేశ్వరరావు . తూర్పుగోదావరిజిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు . సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె ప్రభాకర్. మత్స్య కార సంఘాల ప్రతినిధులు ఇమ్మాన్యుయేల్. రావులపాలెం ధవళేశ్వరం పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# సూపర్ 6 హామీలను అమలు చేయండి

- ◆ ఎస్‌డిపిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా "అబ్దుల్లా ఖాన్"
- ◆ నెల్లూరులో ఎస్‌డిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభ
- ◆ నెల్లూరు నగరంలో ఎస్‌డిపిఐ పార్టీ బైక్స్,కార్స్ ర్యాలీ







**నెల్లూరు,ఫిబ్రవరి 3,(నవభూమి)::** సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభను నెల్లూరు నగరంలోని సెవలేషన్ ఆర్మీ హాల్లో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి మండలి ( ఎస్ ఆర్ సి ) సమావేశాన్ని నిర్వహించారు.2024 వ సంవత్సరం నుంచి 2027వ సంవత్సరం వరకు ఎస్ డి పి ఐ పార్టీ నూతన రాష్ట్రస్థాయి నూతన సభ్యులను ఎన్నుకున్నారు.ఎస్ డి పి ఐ పార్టీ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథులుగా ఎస్ డి పి ఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్ ఫైజీ,జాతీయ కార్యదర్శి ఫైజల్ ఇజ్జుద్దీన్, ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్,ఎన్ డబ్ల్యు సి సభ్యులు జహీర్ అబ్బాస్,ఎస్ డి పి ఐ పార్టీ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ హాజరయ్యారు. ఇంటర్నల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఎస్ డిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్ ఫైజీ సాహెబ్ నూతన రాష్ట్ర నాయకత్వాన్ని ప్రకటించారు.ఎస్ డి పి ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా అబ్దుల్లా ఖాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హాఫీజ్ అతావుల్లా ఖాన్, రాష్ట ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ చాన్ బాషా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా అన్వర్ బాషా,మొహమ్మద్ గని,రాష్ట్ర కార్యదర్శులుగా సుబహాన్,మొహమ్మద్ తాహిర్,రాష్ట్ర ట్రెజరర్ గా షైక్ మున్ తాజ్ బేగం,ఎస్ డబ్ల్యూ సి సభ్యులుగా ఫయాజ్, నయీమున్నిసా,అబ్దుల్ సత్తార్,జహంగీర్ బాషా,ఇమామ్ బాషాలను నియమించారు.ఈ ఎన్నికల అనంతరం నవసంకల్ప బేరి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఎస్ టి పి ఐ పార్టీ రాష్ట్ర మహాసభను నెల్లూరు నగరంలో నిర్వహించామన్నారు.తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎనుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎస్ డి పి ఐ పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీలతో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని.. అబద్ధపు హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని.. లేనిపక్షంలో ఎస్ డి పి ఐ పార్టీ తరఫున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి సెవలేషన్ ఆర్మీ హాల్ వరకు బైక్స్, కార్స్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్, ఫాజిల్,రఫీ,మొహమ్మద్ అలీ,షాఅలీ హుస్సేన్,మ స్తాన్ వలి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు,పలు మండలాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### యువత ఆర్థిక ఉన్నతికి చేపట్టాల్సిన

# చర్యలను అమలు చేయండి

- ◆ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు,ఫిబ్రవరి 3, నవభూమి::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో నివసిస్తున్న యువతకు ఆర్థికపరమైన ఉన్నతిని చేకూర్చేలా తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషించి, ఉన్నత స్థాయి అవకాశాలను అమలుపరిచేలా పరిశీలించాలని కమిషనర్ సూర్య తేజ అధికారులకు సూచించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ల సంయుక్త ఆధ్వర్యంలో సి – క్లాప్ ( సిటీ లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్ ) సమీక్షా సమావేశాన్ని సోమవారం కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యువతలో నైపుణ్య అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు వివిధ రంగాలలో వారికి అందించవలసిన శిక్షణ తదితర అంశాలపై యాక్షన్ ప్లాన్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు చర్చించారు.యాక్షన్ ప్లాన్ కమిటీ నిర్దేశించిన వివిధ అంశాలను అమలుపరిచే అవకాశాలను పరిశీలించి,వీలున్నంత త్వరగా ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు పరచాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ షాబుద్దీన్,మెప్మా పీ.డీ. రాధమ్మ,టాస్క్ ఫోర్ కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు,డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ,బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్,ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శామ్యూల్,లేబర్ డిపార్ట్మెంట్ అనిల్ కుమార్, మెప్మా పీడీ మాధవి,ఎన్.జి.ఓ మదన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య మజాకా





**అనంతపురం జనవరి 03 నవభూమి** నందమూరి బాలయ్య అంటే ఒక బ్రాండ్ . బాలయ్య బాబు సినిమాల్లో ప్రముఖ నటుడుగా గుర్తింపుపొందారు. రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్నారు. గత 2014 నుంచి వరుసగా మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టారు. గత మూడు సంవత్సరాల క్రితం మున్సిపల్ ఎన్నికలు జరిగితే అప్పటి వైసీపీ ప్రభుత్వంలో వైసిపి 32 కౌన్సిలర్లను గెలుచుకోగా ఆరు మందిని మాత్రమే కౌన్సిలర్లను టిడిపి కైవసం చేసుకుంది. ఇటీవల వైసీపీకి చెందిన12 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. దీంతో వైసిపి కౌన్సిలర్లు టిడిపిలోకి చేరడంతో వైసిపి కౌన్సిలర్ల సంఖ్య తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం 1983 నుంచి 40 సంవత్సరాలపాటు హిందూపురంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులే శాసనసభ్యులుగా ఉన్నారు. హిందూపురం టిడిపి కంచుకోటగా నిలిచింది. వైసిపి కౌన్సిలర్ల సంఖ్య పడిపోవడంతో ఎన్నికల కమిషన్ హిందూపురం మున్సిపాలిటీ కి ఎన్నికల నోటిఫికేషన్ జారీ జేసింది. దీంతో హిందూపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా టిడిపి అభ్యర్థి రమేష్ కు 23 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి అనుకూలంగా 14 ఓట్లు వచ్చాయి. ఇందులో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఒక ఓటు వేయగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కె పార్థసారథి కూడా ఓటు వేశారు. దీంతో సునాయాసనంగా మున్సిపల్ చైర్మన్ పదవిని టిడిపి కైవసం చేసుకుంది. ఆరో వార్డు కౌన్సిలర్ రమేష్ చైర్మన్గా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ పదవిని టిడిపి కైవసం చేసుకోవడంతో కూటమి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## కూటమి వచ్చాకనే రోడ్లకు మోక్షం వచ్చింది

**అనంతపురం, ఫిబ్రవరి 03 : నవభూమి** కూటమి ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రోడ్లకు మోక్షం వచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పంచాయతీ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించారు. అక్కడి కాంట్రాక్టర్, స్థానిక నాయకులతో మాట్లాడారు. పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆరా తీశారు. పనుల నాణ్యతలో ఎక్కడా లోపం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా చోట్ల రోడ్ల సమస్య ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాలను పూర్తిగా విస్మరించారన్నారు. అందుకే ఎక్కడ రోడ్డు అవసరం ఉన్నా వెంటనే అంచనాలు పంపుతున్నామన్నారు. నగరంతో పాటు నాలుగు పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నగారాభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, గోపాల్ గౌడ్, సింగమనేని రామాంజినేయులు, కడియాల కొండన్న, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర జల జీవన్ మిషన్‌తో

# ఇంటింటికి మంచి నీరు అందిస్తాం

◆ మాజీ మంత్రి డాక్టర్ పల్లె ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పూజలు

**అనంతపురం జనవరి 03 నవభూమి** కేంద్ర ప్రభుత్వం జలం మిషన్ ప్రాజెక్టు ద్వారా అందించే నిధులతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఈ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఈ మారెమ్మ తల్లి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లమడ మండలంలోని పెమనకుంటపల్లి తండాలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. మారెమ్మ తల్లి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏడు మాసాల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు ,అమరావతి రాజధాని నిర్మాణానికి 15000 కోట్లు ,విశాఖ ఉక్కు కర్మాగారం కు రూ.11,917 కోట్లు కేంద్ర బడ్జెట్ కేటాయించడం ఎంతో గర్వకారణం అన్నారు.జల్ జీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించి ప్రాజెక్టులకు కృష్ణా జలాలు అందించండానికి కేంద్రం ప్రభుత్వం కొంత ఊరట కలిగించే అంశం గా 2028 వరకు జల జీవన్ మిషన్ పనులు చేపట్టడానికి గడువు పెంచింది. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ఇది ఎంతో మేలు చేకూరుతుందని విశ్వాసం నమ్మకం ఉందని తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి తగినన్ని నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలో పుట్టపర్తి ని ఆదర్శ నియోజవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే పల్లె సింధూర





రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలే శంకర్ టిడిపి సీనియర్ నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిరోజూ లక్ష ఉపాధిహామీ

# పనిదినాలు లక్ష్యంగా పని చేయండి

◆ నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు ◆ గ్రామాల్లో సిమెంటురోడ్లు వేగంగా పూర్తి చేయండి

◆ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు,ఫిబ్రవరి 3,నవభూమి::**ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉపాధి హామీ,హౌసింగ్,పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్,ఎంఎస్ఎంఈ సర్వే,పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు,ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు,తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని,ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు,ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శినస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు.ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని,పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రేషన్,వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్,సబ్సిడీ మెదల్కెన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మ్యూటేషన్లు,పట్టా సబ్ డివిజన్లు,ఆన్‌ల్కెన్ ఎఫ్ ల్కెన్ సర్వే మొదల్కెన రెవెన్యూ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్,జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్,డ్వామా,డిఆర్‌డిఎ






పిడి లు వేణుగోపాల్, గంగా భవాని,నాగరాజకుమారి,విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయన్,వెంకట రమణ, డీఈవో బాలాజీ రావు,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య,జిల్లా సర్వే అధికారి నాగశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగవల్లి అన్నసమారాధనకు 10,116 రూపాయలను విరాళంగా అందజేసిన

## బీజేపీ నాయకులు గొల్లవిల్లి రాజేష్



**మాడుగుల ఫిబ్రవరి 3 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు మాజీ కో ఆపరేటివ్ ప్రెసిడెంట్ , బీజేపీ నాయకులు గొల్లవిల్లి రాజేష్ వరలక్ష్మి దంపతులు వడ్డాది లో వచ్చే నెల 3 న జరిగే నాగవల్లి అన్నసమారాధన కు 10116 రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ ప్రతినిధులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ వేలం వాయిదా



**బాపట్ల - నవభూమి** : బాపట్ల పురపాలక సంఘంకు చెందిన పాత వాహనములు,పాత ఇనుము,పాత టేకు కలప విక్రయించుటకు బహిరంగ వేలం 4వ తేదీన నిర్వహించాల్సి ఉండగా వేలం పాటను తాత్కాలికంగా నిలిపివేయడం అయినది అని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.వేలం కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాయిదా వేయడమైనదని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి బహిరంగ వేలం నిర్వహించబడుతుందున్నారు.సదరు తేది,సమయము బహిరంగ వేలం నోటీసు ద్వారా తెలియజేస్తమన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ డీఎస్పీ అభిషేక్



**బాపట్ల -నవభూమి** : బాపట్ల జిల్లాలో ప్రాక్టికల్ శిక్షణ పొందే నిమిత్తం కేటాయించబడిన 2023వ బ్యాచ్‌కు చెందిన ట్రైనీ డీఎస్పీ రావూరి అభిషేక్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప అందజేశారు.

# నాగరాజును అభినందించిన కలెక్టర్



**బాపట్ల -నవభూమి** : జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో ఆదల్టిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గన్మన్ నాగరాజును సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అభినందించారు.నాగరాజు గెలుపొందిన 4 బంగారు పథకాలు ఒక సిల్వర్ పథకాన్ని గెలుపొందారు.1500 మీటర్ 800 మీటర్, 4ఐ100 మీటర్, 4ఐ400 లెటర్,400 మీటర్ సిల్వర్ మెడల్స్‌ను గెలుపొందారు.

## విప్ ఉల్లంఘించిన కార్పొరేటర్లపై వైసిపి

# చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది

- డిప్యూటీ మేయర్ ఎన్నికలో వైసిపిదే నైతిక విజయం
- వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి






**నెల్లూరు,ఫిబ్రవరి 3,నవభూమి:**:నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర,రూరల్ కార్పొరేటర్ల తో కలిసి.. డిప్యూటీ మేయర్ ఎన్నికలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికలో టిడిపి గెలిచినప్పటికీ నైతికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా కార్పొరేటర్ కరిముల్లాని నిలిపి వైసిపి బీఫామ్ ఇచ్చిందని, తెలుగుదేశం పార్టీ కనీసం బీఫామ్ కూడా ఇవ్వలేని దుస్థితిలో అభ్యర్థిని పోటీకి నిలిపిందని ఎద్దేవా చేశారు.ఇండిపెండెంట్ గా అభ్యర్థిని పెట్టుకొని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్ల చేత తెలుగుదేశం పార్టీ ఓట్లు వేయించుకోవడం దుర్మార్గమన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసిందన్న భయంతోనే తెలుగుదేశం పార్టీ ఇండిపెండెంట్ గా పోటీకి దిగిందన్నారు.అయినప్పటికీ వైసిపి బీఫామ్ తో పోటీ చేసిన అభ్యర్థికి ఓట్లు వేయని,వారందరూ విప్ ఉల్లంఘించినట్లేనని,వారు అనర్హత వేటు నుంచి తప్పించుకోలేరని అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలవలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లను ప్రతి సారి కొనుగోలు చేసి కార్పొరేషన్ తమదే అన్నట్టుగా హవా సాగిస్తున్నారని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది పలుకుతుందన్నారు.వాస్తవంగా తాము ఓడిపోయినప్పటికీ నైతికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని పేర్కొన్నారు.విప్పు ఉల్లంఘించిన కార్పొరేటర్లపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోబోతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు.. అమలు దిశగా ప్రజలతో కలిసి పోరాటాలు సాగిస్తుందన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహా సభల్లో

# అనకాపల్లి జిల్లా సమస్యలపై చర్చ

**మాడుగుల ఫిబ్రవరి 3 నవభూమి** నెల్లూరులో 1,2,3 తేదీ ల్లో సిపిఎం పార్టీ 27 వ రాష్ట్ర మహా సభల్లో అనకాపల్లి జిల్లా సమస్యల పై విస్తృతమైన చర్చలు జరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు ఏళ్ళకు ఒకసారి జరిగే సిపిఎం రాష్ట్ర మహా సభల్లో అనకాపల్లి జిల్లా ను సమగ్రమైన అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నూతనం గా ఏర్పడ్డ అనకాపల్లి జిల్లా అన్ని విదాలుగా వెనుక బడి ఉందన్నారు. వ్యవసాయానికి అనుసంధానంగా ఉన్న జిల్లా లోని అన్ని షుగర్ ప్యాక్టరి లను అదునికరించి రైతులు , కార్మికుల భకాయిలు వెంటనే చెల్లించాలని నక్కపల్లి ప్రాంతంలో బల్క్ డ్రగ్ పరిశ్రమ లు రద్దు చేయాలని , అనకాపల్లి బెల్లం మార్కెట్ ను అభివృద్ధి చేయాలని , జీడి పంట లకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని , విశాఖ డెయిరీ లో జరిగిన అవినీతి అక్రమాలపై శాసన సభా కమిటీ నివేదిక బైట పెట్టాలని, తగ్గించిన పాల ధరను వెంటనే పెంచాలని పాల సెకరణ ను కోనసాగించాలని, నాన్ షేడ్యూల్డ్ గిరిజన గ్రామాలను ఐదవ షేడ్యూల్డ్ లో చేర్చాలని , నేటికి లింక్ రోడ్లు సౌకర్యం లేని అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని , డోలి మోతలు అరికట్టాలని , రైవాడ , కోనాం ప్రాజెక్టుల పై అదాని హైడ్రో పవర్ ప్లాంట్ల ను వెంటనే ఆపాలని , ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని , స్మార్ట్ మీటర్లు బిగింపు ను వెంటనే ఆపాలని , ఉపాధి హమిలో కుటుంబానికి రెండు వందలు రోజులు పని ఆరు వందలు కూలి ఇవ్వాలని ఫార్మ్ ఎస్ ఈ జెడ్ లు పారిశ్రామిక ప్రాంతంలోనీ పరిశ్రమలలో ప్రమాదాలు అరికట్టాలని స్థానికు లకు 70 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని యువతి యువకులకు స్కీల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, దాన్యం కోనుగోలు కేంద్రాలు విస్తారంగా పెట్టి మద్దతు ధర ఇచ్చి కోనుగోలు చేయాలని ఎన్నికల మందు అంగన్వాడీ ఆశ మద్యాహ్నం బోజన కార్మికులు ఐకెపి అన్ని రకాల స్కీమ్ వర్క్స్ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా లోని భూకుంభకోణాలపై ధర్యాప్తు జరపాలని పేదలు సాగులో ఉన్న పోడు పారెస్టు బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని మహిళలు మైనర్ బాలికల పైన దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, వృత్తిదార్లుకు రక్షణ కల్పించి రుణాలు మంజూరు చేయాలని ఉద్యోగ ఉపాద్యాయ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేతికరణను వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర మహా సభల్లో ప్రస్తావించారు.వీటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అనకాపల్లి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.



# జిల్లా ఎస్పీని కలిసిన ట్రైనీ డీఎస్పీ అభిషేక్

**బాపట్ల - నవభూమి** : బాపట్ల జిల్లాలో ప్రాక్టికల్ శిక్షణ పొందే నిమిత్తం కేటాయించబడిన 2023వ బ్యాచ్‌కు చెందిన ట్రైనీ డీఎస్పీ రావూరి అభిషేక్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో విధులు నిర్వహించి,విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పశ్చిమ గోదావరికి చెందిన ట్రైనీ డిఎస్పి అనంతపురం పీటీసీలో శిక్షణ పూర్తి చేశారు.ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 6 నెలల పాటు ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.



## క్రీడల్లో సిఐ రాంబాబు ప్రతిభ

### అభినందించిన ఎస్పి తుషార్ డూడి





**బాపట్ల – నవభూమి** జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పలు క్రీడల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. 100 మీటర్లు 400 మీటర్లు పరుగు పందెంలో పాల్గొని రన్నర్‌గా నిలిచారు.జావెలిన్ త్రోలో విన్నర్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా 4ఐ100 పందెంలో మూడో స్థానంలో నిలిచారు.క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని పలు పోటీల్లో విజేతగా నిలవడంపై పోలీస్ సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి సిఐ రాంబాబును ప్రత్యేకంగా అభినందించి మెమొంటో ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

### మూడు రోజులు పాటు ఉత్సాహంగా సాగిన

# పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్







**బాపట్ల – నవభూమి :** విధినిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు గత మూడు రోజులుగా క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని వారి నైపుణ్యాలను బయటకు తీసి అలరించారు. లాఠీలు పట్టుకుని చురగ్గా ఉండే పోలీసులు వారికి వచ్చిన ఆటల్లో బ్యాటు, బాలు, పరుగుపెందెం, జంపింగ్ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఆదివారం సాయంత్రంతో ముగిశాయి. క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని క్రీడా పోటీలు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. అనంతరం మూడు పోలీస్ సబ్ డివిజన్ల, హెూం గార్డ్స్ విభాగం డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ నుండి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు ముగింపు మార్చ్ చేసి జిల్లా ఎస్పీకి గౌరవ వందనం చేశారు. స్పోర్ట్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన జట్టులకు, వ్యక్తిగత విజేతలను జిల్లా ఎస్పీ ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులు అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు ... ఇదే స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు సిబ్బందికి సూచించారు. యానువల్ స్పోర్ట్స్ మీట్ కి నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్ అంటేనే నిరంతరాయంగా విధులు, ప్రముఖుల రాకపోకలు, ముఖ్యమైన సమావేశాలు, ర్యాలీలు , బందోబస్తు, ఇతరత్రా డ్యూటీలతో క్షణం తీరిక లేకుండా ఉంటారన్నారు. ఆ సమయంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ లోపిస్తుందనీ, ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం వల్ల పని ఒత్తిడితో నలిగిపోతున్న పోలీసు అధికారులకు సిబ్బందికి కాస్తంత ఊరట లభిస్తుందన్నారు. మరీ ముఖ్యంగా విధులతో పాటు నిరంతరాయంగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ, వ్యాయామం మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. మంచి ఆరోగ్యంగా ఉంటేనే, విధులను సమర్ధవంతంగా నిర్వహించగలమని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలే జయాపజయాల గూర్చి చింతించకుండా వాటిని సంతోషంగా స్వీకరించాలనీ సూచించారు. ఈ పోటీల్లో విజేతల్కైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో ఓవర్ ఆల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది. పురుషుల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా ఏఆర్‌పీసీ-2236 జీ. కృష్ణ నిలిచారు. మహిళల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా మహిళా కానిస్టేబుల్ -179 జీ. సునీత నిలిచారు. వాలీ బాల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. కబడ్డీ విజేతగా బాపట్ల డివిజన్, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. టగ్ ఆఫ్ వార్ విజేతగా చీరాల సబ్ డివిజన్ రన్నర్ అప్ డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టులు నిలిచాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేటశ్వర్, చీరాల, బాపట్ల, రేపల్లె డిఎస్పి మోయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావులు, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ విజయ సారథి, ట్రైనీ డిఎస్పి అభిషేక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించండి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల – నవభూమి :**రానున్న జరగనున్న ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో త్వరలో జరగనున్న నేపథ్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపున్నిచ్చారు. బాపట్ల పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాజకీయ అనుభవం కలిగిన ప్రజాసేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆలపాటి రాజాను గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాయకులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి,కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయ స్థలం కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు



**బాపట్ల – నవభూమి :** తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి టీడీపీ అభిమాని మువ్వా సుబ్బారావు దానం చేసిన స్థలాన్ని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలో శ్రీనివాసనగర్‌లో 25 ఏళ్ల క్రితం మువ్వా సుబ్బారావు 9.5 స్థలాన్ని టీడీపీ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టాలని నారా చంద్రబాబునాయుడు పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. అయితే నక్కా సత్తార్‌రెడ్డి దొంగ పత్రాలు సృష్టించి వేరే వ్యక్తికి చేశారన్నారు. విషయం తెలిసిన వెంటనే బాపట్ల పట్టణ సీఐ రాంబాబుకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు విచారిస్తున్నారని వైసీపీకి చెందిన వ్యక్తులు ఉన్నారని తెలిపారు. ఈ ఘటనలో ఎంతటి వారి ప్రమేయం ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నేతలు భూఅక్రమాలకు పాల్పడుతూ దొంగపత్రాలు సృష్టించి రుణాలు పొందుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం భూఅక్రమార్కుల ఆటలకు అడ్డుకట్ట వేస్తుందని ఎవరైన నష్టపోతే సంప్రదించాలని ఎమ్మెల్యే వేగేశన కోరారు.

# అంగళ్లులో మరో భూవివాదం

**మదనపల్లె, – నవభుమి :**కురబలకోట మండ లం అంగళ్లు భూ వివాదాలకు నిలయంగా మారింది. మద నపల్లె పట్టణానికి దగ్గరగా ఉండటం, దానికితోడు అటు అనంతపురం, ఇటు కడప జాతీయ రహదారులు అంగళు గుండా వెళ్తుండటంతో అక్కడి ?భూముల ధరలకు రెక్కలొ చ్చాయి. దీంతో ఎప్పుడో అమ్మేసిన భూములపై వివాదాలు సృష్టించడం, అదే భూమిని, ప్లాటును మరొకరికి విక్రయా లతో డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఇలాంటి సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. ఇందులోభాగంగా మొన్న అంగళ్లు సర్వేనంబర్:226, నిన్న అంగళ్లు సర్వేనంబర్:220లలో వివాదాలు, ఘర్షణలు చోటు చేసుకోగా, తాజాగా అంగళు నుంచి ముదివేడు వెళ్లే ప్రధాన మార్గంలోని అంగళ్లు సర్వేనంబర్:236లోనూ ఇలాంటి సం ఘటనే చోటు చేసుకుంది. ఈ భూమి మాదని ఒకరు రం గంలోకి దిగితే, కాదు..మాదంటూ మరొకరు ముందుకెళ్తు న్నారు. ఈ క్రమంలో ఓ వర్గం భూమిని చదును చేసి, రాతి కూసాలతో కంచె వేసి మట్టితోలితే, మరోవర్గం వాటిని తొల గిస్తోంది. దీంతో అక్కడ ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు, ఘర్షణ చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీస్తోంది. ఈ వ్యవహారం అటు స్థానికులు, ఇటు పోలీసులకు తల నొప్పిగా మారిందని చెబుతున్నారు.ముదివేడు రోడ్డులో వారంరోజులుగా జరుగుతున్న సంఘటన నేపథ్యంలో అంగ ళ్లుకు చెందిన బాధితులు ఎం.పార్వతమ్మ, ఎం.రెడ్డెప్పరెడ్డిలు జిల్లా ఎస్పీ, మదనపల్లె డీఎస్పీ, ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు...తుమ్మచెట్లపల్లెకు చెందిన ఎం.శ్రీనివాసులురెడ్డి నుంచి అంగళ్లు సర్వేనంబర్ 236లో 59సెంట్ల భూమిని 2008లో కొనుగోలు చేశారు. ఈ భూమి విక్రయానికి సంబంధించి శ్రీనివాసులురెడ్డి భార్య ఎం.గీతమ్మ సాక్షి సంతకం చేశారు. అయితే ఇదే భూమిని ఎం.గీతమ్మతోపాటు కుమారులు అదే గ్రామానికి చెందిన పి.రెడ్డెప్ప, పి.శ్రీనివాసులుకు విక్రయించినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా స్టే ఇచ్చిందన్నారు. అయితే వివాదా స్పద భూమిని చదును చేసి, ఎర్రమట్టితోలి కంచె ఏర్పాటు చేస్తుండగా అడ్డుకోగా, తమపై దాడి చేశారని బాధితులు ఎం.పార్వతమ్మ, ఎం.రెడ్డెప్పరెడ్డిలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. అలాగే ఒకే భూమిని ఇద్దరికి అమ్మి తమకు మోసం చేసిన నిందితులపై చర్యలు తీసు కుని, తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు.